అబ్కారీ ఆదాయం రూ.56.46లక్షలు

సిటీబ్యూరో, జనవరి 1(నమస్తే తెలంగాణ): నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకుని 'డిసెంబర్ 31' కోసం హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల పరిధిలో మొత్తం 243 ఈవెంట్లు జరుగగా.. మరో 44 ఈవెంట్లు రాష్ట్రంలోని ఇతర జిల్లాల్లో జరిగినట్లు అబ్కారీ శాఖ అధికారులు వెల్లడించారు. ఈ క్రమంలో ఈవెంట్ల కోసం నిర్వాహకులు తీసుకున్న అనుమతి ద్వారా అబ్కారీ శాఖకు మొత్తం రూ.56.46లక్షల ఆదాయం సమకూరినట్లు అధికారులు వెల్లడించారు. కాగా, ఈ అనుమతుల్లో ఒక భారీ ఈవెంట్‌కు రూ.2.50లక్షలు, మరో మూడు ఈవెంట్లకు రూ.లక్ష చొప్పున నిర్వాహకులు చెల్లించగా.. రూ.50వేల రుసుముతో మరో 7 ఈవెంట్లకు అనుమతులు ఇచ్చినట్లు అధికారులు తెలిపారు. గత సంవత్సరం 2023 డిసెంబర్ 31న 224ఈవెంట్లు జరగగా.. వాటి అనుమతుల ద్వారా 44.76లక్షల ఆదాయం సమకూరినట్లు అధికారులు వెల్లడించారు.

పబ్‌లో హోరెత్తిన శబ్దం.. కేసు నమోదు

బంజారాహిల్స్, జనవరి 1: నూతన సంవత్సర వేడుకల్లో పబ్‌లలో మ్యూజిక్ హోరెత్తింది. మోతాదుకు మించి ఎక్కువగా శబ్దంతో మ్యూజిక్ ప్లే చేసిన రెండు పబ్‌లపై జూబ్లీహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం... జూబ్లీహిల్స్‌లోని బేబిలోన్ పబ్, ఎన్ ఊల్ పబ్‌లలో మంగళవారం రాత్రి అత్యధిక మోతాదుతో మ్యూజిక్ పెట్టారు. దీంతో స్థానికుల ఫిర్యాదు మేరకు జూబ్లీహిల్స్ పోలీసులు అక్కడికి చేరుకొని నిర్వాహకులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన

సిటీబ్యూరో, జనవరి 1(నమస్తే తెలంగాణ): రోడ్డు ప్రమాదాలపై వాహనదారులకు అవగాహన కల్పించడమే లక్ష్యంగా జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవంలో భాగంగా హైదరాబాద్ జేటీసీలు రమేశ్, చంద్రశేఖర్‌గౌడ్, డీటీసీ రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం ర్యాలీ చేపట్టారు. ఈనెల 31వ తేదీ వరకు అవగాహన కార్యక్రమం ఉండనున్నది. ఈకార్యక్రమంలో ఆర్టీఓ పురుషోత్తం, కిష్టయ్య అధికారులు పాల్గొన్నారు.

రైలు ఢీకొని హోంగార్డు మృతి

కాచిగూడ, జనవరి 1: పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొని ఓ మహిళ మృతి చెందింది. కాచిగూడ రైల్వే హెడ్‌కానిస్టేబుల్ సమ్మయ్య తెలిపిన వివరాల ప్రకారం... కందికల్‌గేట్ ప్రాంతానికి చెందిన శంకర్ భార్య పుష్ప(50) వృత్తిరీత్యా హోంగార్డు. బుధవారం ఉప్పుగూడ కందికల్ గేట్ సమీపంలో పట్టాలు దాటుతుండగా.. ఎంఎంటీఎస్ రైలు ఢీకొనడంతో ఆ మహిళ అక్కడికక్కడే మృతి చెందింది. రైల్వే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని ఉస్మానియా దవాఖానకు తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే పోలీసులు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి
మరొకరికి తీవ్రగాయాలు

బడంగ్‌పేట, జనవరి 1: ద్విచక్ర వాహనానికి కారు ఢీకొట్టిన ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందగా.. మరో వ్యక్తికి తీవ్రగాయాలైన సంఘటన మహేశ్వరం పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. సీఐ వెంకటేశ్వర్ల కథనం ప్రకారం.. ఉత్తరప్రదేశ్‌కు చెందిన దీపక్ చంద్ర(22) మృతి చెందగా.. మనోజ్‌కు తీవ్రగాయాలు కావడంతో ఉస్మానియా ఆస్పత్రికి తరలించినట్లు సీఐ తెలిపారు. లేమూరు సమీపంలోని శ్రీశైలం హైవే రోడ్డుపై ద్విచక్ర వాహనంపై వస్తున్న దీపక్ చంద్ర, మనోజ్ ఆయిల్ మిల్‌లో పనిచేస్తారన్నారు. బతుకుదెరువు కోసం ఉత్తరప్రదేశ్ నుంచి వచ్చినట్లు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వెంకటేశ్వర్లు తెలిపారు.

నగరంలో పెరిగిన భౌతిక దాడులు

- సిటీలో భారీగా నమోదవుతున్న బాడీ అఫెన్సెస్ కేసులు
- 65 శాతం పెరగడంతో ప్రజలలో ఆందోళన
- అస్తవ్యస్తమైన పెట్రోలింగ్

సిటీబ్యూరో, జనవరి 1(నమస్తే తెలంగాణ): హైదరాబాద్‌లో భౌతిక దాడులు (బాడీ అఫెన్స్ కేసులు) భారీగా పెరిగాయి. 65 శాతం వరకు ఈ కేసులు పెరగడం ఆందోళన కలిగిస్తున్నది. హత్యలు, దాడులు, కిడ్నాప్‌లు నగరంలో ఎక్కువగా చోటు చేసుకోవడంతో శాంతి భద్రతలను ప్రశ్నిస్తున్నాయి. ప్రశాంతంగా ఉన్న హైదరాబాద్‌లో నేరాలు పెరిగిపోవడం అన్ని రకాలుగా ప్రభావం చూపుతున్నది. టెక్నాలజీని ఉపయోగిస్తూ నేరాలను తగ్గించేందుకు పని చేసిన అదే పోలీసులు ప్రభుత్వం మారగానే ఆ టెక్నాలజీని ఎక్కువగా వాడకుండా చేతులెత్తేస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. ఆ టెక్నాలజీని పర్యవేక్షించే వారు సరిగ్గా లేక పోవడంతో వ్యవస్థ అంతా కుప్పకూలిపోయినట్లుగా మారుతుందని చర్చించుకుంటున్నారు. రౌడీషీటర్లు రెచ్చిపోతూ దాడులు, హత్యలు చేయడంతో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. వెంట వెంటనే హత్యలు జరుగుతున్నా పోలీసులు పట్టించుకోవడంలో నిర్లక్ష్యం వహించారనే వాదన విన్పిస్తున్నది. ఒక పక్క రౌడీషీటర్ల హల్‌చల్ చేస్తే ఏకంగా ఉన్నతాధికారులు సైతం రంగంలోకి దిగి పరిస్థితులను చక్కబెట్టాల్సిన పరిస్థితి నెలకొన్నది. సాధారణ దాడులు చాలా వరకు పెరిగాయి. గొడవలు, ఒకరిపై ఒకరు దాడి చేసుకోవడంతోనే శారీరక నేరాలు భారీగా పెరుగుతూ వచ్చాయి.

స్తంభించిన టెక్నాలజీ..!

పోలీసులు ఉపయోగిస్తున్న యాప్‌లను సైబర్ నేరగాళ్లు హ్యాక్ చేశారు. దీంతో కొన్నాళ్లు కొన్ని యాప్‌లు పనిచేయలేదు. అత్యవసరమైనవి కూడా పనిచేయకపోవడంతో క్షేత్ర స్థాయిలో ప్రజలకు సేవలందించే పోలీసులు సైతం ఇబ్బందులు ఎదుర్కొన్నారు. డయల్ 100 వంటి సేవలు వేగంగా అందించేందుకు ఈ టెక్నాలజీనే ఉపయోగిస్తుంటారు. కొంత టెక్నాలజీ స్థంభించడంతో ఇలాంటి సేవలు ఆలస్యంగా జరిగాయి. పెట్రోలింగ్ వ్యవస్థను మానిటరింగ్ చేస్తే వ్యవస్థ కూడా గాడి తప్పింది. పెట్రోలింగ్ వ్యవస్థ అస్తవ్యస్తం కావడంతో అన్ని రకాలుగా నేరగాళ్లకు కలిసి వచ్చింది. దీంతో ఈ సమయం కలిసి నేరగాళ్లు రెచ్చిపోయి నేరాలకు పాల్పడ్డారు. కొందరు దాడులు చేస్తూ ప్రజలను భయాందోళనకు గురి చేసే పరిస్థితికి వెళ్లిందని కొందరు అధికారులు చర్చించుకున్నారు. హైదరాబాద్‌లో ప్రశాంతమైన వాతావరణం ఉండాలంటే గత ప్రభుత్వం చేపట్టిన సాంకేతికపరమైన సంస్కరణలు పక్కాగా కొనసాగిస్తేనే నేరాలు అదుపులో ఉంటాయని కొందరు అధికారులు సూచిస్తున్నారు. గత రెండేండ్లలో నమోదైన బాడిలీ అఫెన్సెస్ కేసుల వివరాలు ఇలా ఉన్నాయి

సంవత్సరం	నేరాల సంఖ్య
2023	5,098
2024	8,447

40 ప్రత్యేక బృందాలతో డ్రగ్స్ నియంత్రణ

అబ్కారీ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ వి.బి.కమలాసన్‌రెడ్డి

తనిఖీల్లో భాగంగా విధుల్లో పాల్గొన్న పోలీసు అధికారులు

సిటీబ్యూరో, జనవరి 1(నమస్తే తెలంగాణ): నూతన సంవత్సర వేడుకలను దృష్టిలో పెట్టుకుని గ్రేటర్‌లో డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాల వినియోగం, సరఫరా జరగకుండా నిర్వహించిన 'ఆపరేషన్ డ్రగ్స్' సక్సెస్ అయినట్లు అబ్కారీ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ వి.బి.కమలాసన్‌రెడ్డి వెల్లడించారు. వేడుకలు నిర్వహించే పబ్బులు, క్లబ్బులు, ఫామ్‌హౌస్‌లు, గెస్ట్‌హౌస్‌లు, రిసార్ట్‌లు, స్టార్ హోటళ్లు వంటి దాదాపు అన్ని ప్రదేశాలను జల్లెడపట్టినట్లు ఈడీ తెలిపారు. ఇందులో భాగంగా 40 ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపామని, అందులో టీజీన్యాబ్, పోలీసులు, అబ్కారీ అధికారులతో కలిసి 17 బృందాలను ఏర్పాటు చేశామని, మిగిలిన బృందాల్లో ఎస్‌టీఎఫ్, డీటీఎఫ్, స్థానిక ఎక్సైజ్ అధికారులు ఉన్నారని, ఈ బృందాలన్నీ వేర్వేరుగా గ్రేటర్ పరిధిలోని వేడుకలు జరిగిన దాదాపు అన్ని ప్రదేశాలను సూక్ష్మంగా తనిఖీ చేసినట్లు వివరించారు. వీటితోపాటు నగర, రాష్ట్ర సరిహద్దుల్లో పెద్దఎత్తున తనిఖీలు చేపట్టి డ్రగ్స్, గంజాయి, నాన్‌డ్యూటీ పెయిడ్ మద్యం నగరంలోకి రాకుండా నిరోధించగలిగామన్నారు. ఈ బృందాల పనితీరును ఎప్పటికప్పుడు కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి పర్యవేక్షించడం జరిగిందని, ప్రతి బృందం గంట గంటకు వేడుకల్లోని పరిస్థితులను కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు చేరవేశారని, ఈ క్రమంలో అబ్కారీ, పోలీసు, టీన్యాబ్ అధికారులతో పాటు ముఖ్యంగా ప్రజల సహకారంతో 2025 నూతన సంత్సర వేడుకల్లో డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాల వినియోగాన్ని దాదాపుగా నియంత్రించగలిగామన్నారు. ఈ సందర్భంగా అబ్కారీ ఈడీ కమలాసన్‌రెడ్డి అబ్కారీ అధికారులు, సిబ్బందిని అభినందించారు.

ఇద్దరికి డ్రగ్ పాజిటివ్

బంజారాహిల్స్‌లోని కన్నాబిస్ పబ్ వద్ద ఇద్దరు వ్యక్తులకు డ్రగ్ పాజిటివ్ వచ్చిందని ఈడీ తెలిపారు. అయితే పబ్‌లో మాత్రం ఎక్కడ కూడా డ్రగ్స్ ఆనవాళ్లు లభించలేదని, పాజిటివ్ వచ్చిన వారు బయట డ్రగ్ తీసుకుని వచ్చినట్లు తెలుస్తుందన్నారు. పాజిటివ్ వచ్చినవారికి నోటీసులు ఇచ్చి, పూర్తి వివరాలు సేకరిస్తున్నట్లు తెలిపారు. అంతే కాకుండా అమీర్‌పేట, ఎస్ఆర్‌నగర్‌లోని హోటల్ గోకుల్ గ్రాండ్ ప్రాంతంలో జరిపిన తనిఖీల్లో ఓ వ్యక్తి వద్ద 313 గ్రాముల గంజాయి, మరో వ్యక్తి వద్ద 3.313 గ్రామలు చొప్పున గంజాయి లభించినట్లు తెలిపారు.

ఖాళీ చేయమని ముందే చెప్పాం.. నిర్లక్ష్యంగా ఉన్నారు..

- బఫర్‌జోన్ ఆక్రమించారు.. కూల్చేశాం..
- చెరువుల హద్దులను ఆక్రమిస్తే నోటీసులివ్వనక్కర్లేదు..
- ఖాజాగూడ కూల్చివేతలపై హైడ్రా కమిషనర్ రంగనాథ్

సిటీబ్యూరో, జనవరి 1(నమస్తే తెలంగాణ): ఖాజాగూడలోని భగీరథమ్మ చెరువు, తౌటోని కుంటల్లో మంగళవారం హైడ్రా కూల్చివేతలపై హైకోర్టు సీరియస్ అయింది. మరోవైపు కూల్చివేతల బాధితులంతా హైడ్రా చర్యలను నిరసించారు. ఈ నేపథ్యంలో హైడ్రా కమిషనర్ రంగనాథ్ బుధవారం ఖాజాగూడ కూల్చివేతలపై ఓ ప్రకటన విడుదల చేశారు. తమ నివాసాల్లోకి వరదనీరు వస్తున్నదంటూ చెరువు ఆక్రమణలపై స్థానికుల ఫిర్యాదు మేరకు భగీరథమ్మచెరువు, తౌటోనికుంటలను రెండుసార్లు క్షేత్రస్థాయిలో హైడ్రా బృందం పర్యటించిందని రంగనాథ్ పేర్కొన్నారు. ఆ తర్వాత గత నెల 28వ తేదీన బుద్ధభవన్‌లోని హైడ్రా కార్యాలయంలో కమర్షియల్ షాప్ ఓనర్స్, రియల్ ఎస్టేట్ డెవలపర్స్, శిఖం పట్టాదార్లతో సమావేశమయ్యామని, అదే సమయంలో గూగుల్ మ్యాపులను చూపించి ఆక్రమణలపై వివరించామని తెలిపారు. ఎనిమిదేళ్ల కిందటే తౌటోనికుంటకు ఫైనల్ నోటిఫికేషన్, భగీరథమ్మ చెరువుకు ప్రిలిమినరీ నోటిఫికేషన్ ఇచ్చి ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్‌ల హద్దులను నిర్ధారించారని రంగనాథ్ తెలిపారు. నవంబర్‌లో భగీరథమ్మ చెరువులో భవన నిర్మాణ వ్యర్థాలను డంప్ చేస్తున్న కంపెనీ యజమానిపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశామని తెలిపారు. అదేవిధంగా భగీరథమ్మ చెరువు, తౌటోనికుంటల బఫర్‌జోన్‌లో ఆక్రమణలకు పాల్పడుతున్న వారిని హైడ్రా కార్యాలయంలో జరిగిన మీటింగ్‌లోనే నాలుగైదురోజుల్లో ఖాళీ చేయాలని హెచ్చరించినా వారు ఖాళీ చేయకపోవడంతో డిసెంబర్ 30వ తేదీన నోటీసులిచ్చి 31న కూల్చేశామని తెలిపారు. వాటర్‌బాడీస్‌ను ఆక్రమించిన వారికి ఎటువంటి నోటీసులివ్వకుండానే కూల్చేసే అధికారముంటుందంటూ మున్సిపల్ యాక్ట్, సుప్రీంకోర్టు తీర్పులు చెబుతున్నాయని రంగనాథ్ పేర్కొన్నారు. తౌతోనికుంట, భగీరథమ్మ చెరువుల ఆక్రమణలకు సంబంధించిన గూగుల్ చిత్రాలను పత్రికలకు విడుదల చేశారు.

నగరంలో పలు చోట్ల డీసీఏ దాడులు

అక్రమంగా తయారు చేస్తున్న రూ.2కోట్ల విలువైన ఔషధాలు సీజ్

సిటీబ్యూరో, జనవరి 1 (నమస్తే తెలంగాణ): అనుమతి లేకుండా అక్రమంగా ఔషధాలు తయారు చేస్తున్న ఫార్మా కంపెనీపై డీసీఏ అధికారులు దాడులు జరిపారు. ఈ దాడుల్లో రూ.2కోట్ల విలువ చేసే ఔషధాలను సీజ్ చేసి, సదరు తయారీ కంపెనీకి నోటీసులు జారీ చేశారు. డీసీఏ డీజీ వి.బి.కమలాసన్‌రెడ్డి కథనం ప్రకారం...సంగారెడ్డి జిల్లా, బొల్లారం గ్రామంలోని 'అక్రాన్ ఫార్ములేషన్స్ ఇండియా ప్రై.లి.' అనే ఫార్మా కంపెనీ డీసీఏ అనుమతి తీసుకోకుండా, ఔషధాలు తయారు చేయడానికి అవసరమైన ఎలాంటి వసతులు లేకుండానే అక్రమంగా ఎస్పర్ ఫ్లెక్స్ క్రీమ్, మెడ్పుర ఆయింట్‌మెంట్, అమోనియం లాక్టేట్ లోషన్, అమోనియం లాక్టేట్ క్రీమ్‌లను పెద్ద ఎత్తున తయారు చేసి మార్కెట్లోకి సరఫరా చేస్తున్నారు. ఈ మేరకు సమాచారం అందుకున్న డీసీఏ అధికారులు మంగళవారం సదరు తయారీ కంపెనీపై దాడులు జరిపారు. ఈ దాడుల్లో రూ.2కోట్ల విలువ చేసే ఔషధాలను సీజ్ చేసి, ఔషధ తయారీ కంపెనీకి నోటీసులు జారీచేశారు.

మరో కేసులో నకిలీ ఔషధాలు సీజ్

అలర్జీ, ఆస్తమా వంటి సమస్యలకు వినియోగించే 'మాంటెక్-ఎల్‌సి' నకిలీ టాబ్లెట్లు సరఫరా చేస్తున్న పలు ఫార్మా ఏజెన్సీలపై డీసీఏ అధికారులు దాడులు జరిపారు. ఈ దాడుల్లో మలక్‌పేట, సంతోష్‌నగర్‌లోని హైపర్ ఫార్మా ఎజెన్సీలో పెద్ద ఎత్తున నకిలీ మాంటక్-ఎల్‌సి టాబ్లెట్లను గుర్తించి సీజ్ చేశారు. ఈ మేరకు సదరు ఏజెన్సీతో పాటు తయారీ కంపెనీకి నోటీసులు జారీచేశారు.

ముషీరాబాద్‌లోని పద్మారావునగర్ రోడ్డులో రహదారి పక్కన పేరుకుపోయిన వ్యర్థాలు

మహేంద్రసింగ్ ధోనీ అభిమాన సంఘమైన తెలుగు ఎంఎస్‌డీయన్స్ రూపొందించిన 2025 క్రికెట్ క్యాలెండర్‌ను బుధవారం ఉప్పల్ స్టేడియంలో ఆవిష్కరిస్తున్న హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్‌మోహన్‌రావు

టీవీ నటిని వేధిస్తున్న యువకుడి అరెస్టు

బంజారాహిల్స్, జనవరి 1 : ఓ టీవీ నటిని వేధింపులకు గురి చేస్తున్న ఓ వ్యక్తిని జూబ్లీహిల్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. వివరాల్లోకి వెళ్తే.. విజయవాడలోని మాచవరం ప్రాంతానికి చెందిన బత్తుల ఫణితేజ(29) షూటింగ్స్‌లో పనిచేస్తుంటాడు. రెండేళ్ల కిందట భర్తతో విడిపోయి తన ఇద్దరు పిల్లలతోపాటు శ్రీకృష్ణానగర్‌లో నివాసం ఉంటూ టీవీ సీరియళ్లలో నటిస్తున్న ఓ మహిళ(29)తో మూడు నెలల కిందట ఫణితేజ పరిచయం పెంచుకున్నాడు. ఆమెతో స్నేహంగా నటించడంతోపాటు వెంటపడి వేధిస్తుండటం మొదలుపెట్టాడు. తన కోరిక తీర్చాలని, పెండ్లి చేసుకుంటానంటూ వెంటపడుతుండటంతో ఆమె అతడిని దూరం పెట్టింది. దీంతో కక్షకట్టిన ఫణితేజ ఆమె గురించి చెడుగా ప్రచారం చేయడంతోపాటు అసభ్యకరమైన వీడియోలు పంపించడం మొదలుపెట్టాడు. ఈ మేరకు మూడురోజుల కిందట బాధిత మహిళ పోలీసులకు ఫిర్యాదు చేయగా.. బీఎన్ఎస్ 75(2), 78(2), 79, 351(2) సెక్షన్ల కింద కేసు నమోదు చేసిన జూబ్లీహిల్స్ పోలీసులు నిందితుడు బత్తుల ఫణితేజను బుధవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

6 నుంచి హైడ్రా గ్రీవెన్స్

- పదిరోజుల్లో పీఎస్ ఏర్పాటు
- సంక్రాంతి తర్వాత నుంచి కార్యకలాపాలు

సిటీబ్యూరో, జనవరి 1(నమస్తే తెలంగాణ): జనవరి 6వ తేదీ నుంచి హైడ్రా గ్రీవెన్స్ నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రతి సోమవారం బుద్ధభవన్‌లోని హైడ్రా కార్యాలయంలో 'ప్రజావాణి' నిర్వహించి అందులో ప్రజల నుంచి నేరుగా ఫిర్యాదులను స్వీకరించనున్నారు. ఈ మేరకు ఈనెల 6వ తేదీ సోమవారం ఉదయం 10.30గంటల నుంచి ఒంటి గంట వరకు ఫిర్యాదులు స్వీకరించనున్నట్లు అధికారులు తెలిపారు. ఫిర్యాదుదారులు తమ వద్ద ఉన్న ఆక్రమణలకు సంబంధించిన ఆధారాలు, సర్వే నంబర్లు, వీలైతే ఫొటోలతో తమ దరఖాస్తులు ఇవ్వాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు. ప్రజల నుంచి నేరుగా స్వీకరించే ఫిర్యాదుల్లో ప్రధానంగా చెరువులు, కుంటల ఆక్రమణలపై ఫోకస్ చేయనున్నారు. న్యాయవివాదాలు లేకుండా ఉండే దిశగా పూర్తి పకడ్బందీగా ఫిర్యాదుల పరిష్కారానికి ప్రయత్నించాలని సిబ్బందికి కమిషనర్ దిశానిర్దేశం చేశారు. మరోవైపు ప్రభుత్వ స్థలాలు, పార్కులకు సంబంధించి కబ్జాలపై వచ్చే ఫిర్యాదులను కూడా జీహెచ్ఎంసీ విజిలెన్స్ విభాగానికి రిఫర్ చేసి వారి సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. తమ ఫిర్యాదులపై పురోగతిని ఫిర్యాదు ఇచ్చిన తర్వాత శుక్రవారం ప్రజలే నేరుగా తెలుసుకునేలా అవకాశం కల్పిస్తున్నారు. గ్రీవెన్స్‌లో వచ్చే ఫిర్యాదులను పది నుంచి 15 రోజుల్లోగా పరిష్కారం చేసే దిశగా ప్రయత్నం చేస్తామని హైడ్రా అధికారులు చెప్పారు. మరో పది రోజుల్లో హైడ్రా పోలీస్ స్టేషన్ ఏర్పాటు కానున్నట్లు హైడ్రా అధికారి ఒకరు చెప్పారు. పీఎస్ ఏర్పాటుకు సంబంధించి సీఎం రేవంత్‌రెడ్డి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తున్నది. మరో రెండురోజుల్లో పీఎస్ ఏర్పాటుపై అధికారిక ఉత్తర్వులు వెలువడనున్నట్లు సమాచారం. సంక్రాంతి తర్వాత నుంచి పోలీస్ స్టేషన్ కార్యకలాపాలు కొనసాగనున్నట్లు అధికారులు చెప్పారు. అయితే ఇప్పటికే హైడ్రాకు 5800 ఫిర్యాదులు వచ్చినట్లు ఇటీవల కమిషనర్ రంగనాథ్ తెలిపారు. ఇందులో 4684 ఫిర్యాదులను అటెండ్ చేశామని, వీటిలో కూడా 3428 చెట్లు పడిపోవడం, 912 నీరు నిలిచిన ప్రాంతాలు, 199 రెస్క్యూ కాల్స్, 133 అగ్ని ప్రమాదాలలో డీఆర్ఎఫ్ పాల్గొని సహాయక చర్యలు అందించినట్లు తెలిపారు. మరో 1100 ఫిర్యాదుల్లో ఎక్కువగా ఓఆర్ఆర్ లోపల ఉన్న మున్సిపాలిటీల్లో పార్కులు, రోడ్ల ఆక్రమణలపై ఉన్నాయని, మరి కొన్ని చెరువుల ఆక్రమణలపై ఉన్నట్లుగా తెలిపారు. గ్రీవెన్స్‌లో ఈ ఆక్రమణలపై ఫిర్యాదుల సంఖ్య పెరిగే అవకాశముందని అధికారులు చెప్పారు.

మద్యానికి బానిసై ఉరేసుకొని కానిస్టేబుల్ ఆత్మహత్య

కానిస్టేబుల్ జాతావత్ కిరణ్

మలక్‌పేట, జనవరి 1: మద్యానికి బానిసైన ఓ కానిస్టేబుల్ ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మలక్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఆస్మాన్‌ఘడ్ ఎస్టీ బస్తీలో చోటు చేసుకున్నది. పోలీసుల కథనం ప్రకారం.. 2014 బ్యాచ్‌కు చెందిన జాతావత్ కిరణ్(36) ఫిలింనగర్ పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తూ ఆస్మాన్‌ఘడ్ ఎస్టీ బస్తీలో కుటుంబ సభ్యులతో కలిసి నివసిస్తున్నాడు. అతడికి భార్య, ఇద్దరు కూతుళ్లు (6, 9 ఏళ్ల వయస్సు) ఉన్నారు. పై పోర్షన్‌లో అతడి సోదరుడు నివాసముంటుండగా, కింది పోర్షన్‌లో కిరణ్ కుటుంబ సభ్యులు నివాసముంటున్నారు. కొంత కాలంగా మద్యానికి బానిసైన కిరణ్, భార్య పిల్లలను వేధిస్తుండేవాడు. భార్య పిల్లలను గదిలో ఇంట్లో నుంబయటికి పంపించి తలుపులు వేసుకొని తాగుతుండేవాడు. అయితే నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో నాలుగురోజుల ముందుగానే లీవ్ పెట్టి ఇంటి వద్దనే ఉంటున్న కిరణ్ నిత్యం తాగి భార్య పిల్లలతో గొడవ పడుతున్నాడు. బుధవారం ఉదయం తాగివచ్చి భార్య పిల్లలతో గొడవపడి వారిని బయటికి పంపించి తలుపులు వేసుకున్నాడు. దాంతో వారు ఇరుగు, పొరుగు ఇండ్లల్లో మధ్యాహ్నం 3 గంటల వరకు ఉండి భోజనం చేసేందుకని ఇంటికి వచ్చారు. తలుపులను బాధినప్పటికీ లోపలి నుంచి ఎలాంటి స్పందన రాకపోవడంతో కిటికీలో నుంచి చూడగా ఫ్యాన్‌కు వేలాడుతూ కనిపించాడు. దాంతో బోరుమన్న అతడి భార్య, సోదరుడికి ఫోన్‌చేసి వెంటనే యశోద ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతుడి కుటుంబసభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-326616

CHITS & DEPOSITS

★Regd. Chits: 5L, 10L, 15L, 20L, 25L, 50L & 1 Crore Chits. Commitment available. Contact: 8464919899. NT-326882

OLD AGE HOME

★వృద్ధులు, NRI's విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మేడిపల్లి. దీర్ఘకాలిక మంచాన ఉన్న వారికి 24/7 మెడికల్ సర్వీసెస్, ఉప్పల్ & ECIL - కీసర రోడ్, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతితో. సంప్ర: 7981467036, 9391039990. NT-326901

PLOT FOR SALE

★Bhongiri Yellamma Temple Opp. HMDA Villa Plots & Ghatkesar Two HMDA Villas "Low Cost". Cont: 9121830146, 9154270146. NT-326617

★Farm Plots for Sale: 3000 Per Sq.Yard, Near 400 Acres Govt. Sez, Kalwakurthy, Srisailam Highway. Ph: 7981200477. NT-326920

★450 Square Yards, 45 Lakhs 45 Months Monthly (1) Lakh (0)% Interest, (0)% Down Payment, DTCP & RERA Approved Final Layout @ Shadnagar. 9949695027. NT-326927

★JB's INFRA PROJECTS offering Highway Facing HMDA, DTCP Plots Kongarakalan, Ibrahimpatnam, Mall, Choutuppal. Bank Loan avilable. Call for more details: 9985247475. NT-338993

WANTED

jobs Apply Now!

★ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్లను, పిల్లలను చూసుకొనుటకు, ఇంటిపని, వంటపని చేయుటకు వర్కర్లు, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 20K. 8977639662 / 8977639663. NT-338992-All

WANTED

★సోమాజిగూడ ఏరియాలో ప్రముఖ హాస్పిటల్ నందు అంబులెన్స్ మరియు కారు నడుపుటకు అనుభవజ్ఞులైన డ్రైవర్లు కావలెను. మంచి జీతం కలదు. PF మరియు ESI సౌకర్యం కలదు. సంప్రదించగలరు. 9154638558. NT-327501

EDUCATION

★రెగ్యులర్ & డిస్టెన్స్: డిగ్రీ, PG, B.Tech, ఫార్మసీ, GNM, నర్సింగ్, B.Ed, B.P.Ed, MBA. Dr. JS అకాడమీ (ISO 9001 : 2015 సర్టిఫైడ్). ఫోన్: 8866977112 NT-337305-All

CHANGE OF NAME

★I, GUNDU SRIKAR, S/o. G Venugopala Sharma, R/o. Plot No. 8 & 9 Part, Road No. 4, Bhagavan Colony, Kushaiguda, ECIL, Hyderabad-500 062 have Changed My Name to G SRIKAR SHARMA for all purposes. NT-12792

★I, RAMA LAXMI DEVI TARAPATLA, W/o. Anand Mohan Tarapatla have Changed My Name to KASI RAMA LAKSHMI DEVI vide affidavit Dated 31 Dec. 2024, sworn before Notary M Rajesh Reddy. NT-36878

★I, LALOLLA NAVEEN KUMAR GOUD, S/o. Lal Anjaiah Goud, R/o. 1-45, Netaji Colony, Hanuman Temple, Rachakonda, Ranga Reddy, Hyderabad-500 005, have Changed My Name to LAL NAVEEN GOUD for all purposes. NT-12794

★I, SWATHI MUSALIGARI, R/o. 10-243, Road No. 6, Meenakshi Estate, Jeedimetla, Suchitra Junction, Medchal-Malkajgiri Dist-67, Telangana State. Changed My Name as SWATHI MOTHE, W/o. Musaligari Surender Reddy for all future purposes. NT-337359

★I, THAKUR RAJENDRA SINGH, S/o. Thakur Prathap Singh, R/o. H.No. 4-132, Pragathi Colony, Near Shiva Sai Towers, Meerpet, Rachakonda, Ranga Reddy, Telangana, Indian-500 097. Changed My Name from THAKUR RAJENDER SINGH to "THAKUR RAJENDRA SINGH" for all purposes. NT-Rajeev

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు మాధ్యమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) ప్రతి అదనపు లైనుకు రూ.75/-

ఫ్రీలాన్స్ మరియు నమస్తే తెలంగాణ పత్రిక కార్యాలయం, 40-1-483, V.T. & S.R. Arcade, Road No. 12, Banjara H